



# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 30-12-2023 సంపుటి: 06 సంచిక: 110 పేజీలు: 8 వెల: రూ 3-00



# ఆంధ్రప్రదేశ్‌లో పవన్ కు అడ్రస్ ఉండదు

**పక్క రాష్ట్రంలో శాశ్వత నివాసం**
**మోసాలు చేసేవారికి మద్దతు ఇవ్వడం సిగ్గుచేటు**
**పవన్ కల్యాణ్ పై జగన్ ఘాటు విమర్శలు**







అమరావతి,డిసెంబర్29( విభారె) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ భీమవరంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. అరాచక శక్తులకు మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. దత్తపుత్రుడు పక్క రాష్ట్రంలో శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్నాడన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పవన్ కల్యాణ్ అడ్రస్ ఉండదన్నారు. చంద్రబాబు సీఎం అయితే చాలు అని అవే వేలకోట్లు రూపాయలని భావిస్తున్నారన్నారు. అసలు పొత్తులో ఎన్ని సీట్లు ఇచ్చినా అసలు సీట్లు ఇవ్వకపోయినా ఒప్పుకుంటాడన్నారు. మోసాలు చేస్తూ ప్రజలను దోచుకునేవారికి మద్దతు ఇవ్వడం సిగ్గుచేటు అని పవన్ కళ్యాణ్‌పై ధ్వజమెత్తారు. ప్రజలు కోసం త్యాగాలు చేసే నాయకులు ఉంటారు. అయితే ఈ దత్తపుత్రుడు ప్యాకేజీల కోసం తనను నమ్ముకున్న వారిని త్యాగం చేసే రాజు పవన్ కల్యాణ్ అని పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఆడవాళ్లను ఆట వస్తువులుగా చూస్తూ పెళ్లి అనే పవిత్ర వ్యవస్థను నాశనం చేసిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని జగన్ విమర్శించారు. నాలుగేళ్లకొసారి పెళ్లి చేసుకోవడం తిరిగి వారికి విడాకులు ఇవ్వడం మళ్ళీ మరొకర్ని పెళ్ళి చేసుకోవడం అలవాటుగా మారిందన్నారు. కార్లను మార్చినంతా సులభంగా భార్యలను మార్చుతున్నా పవన్ కల్యాణ్ ఈ రాష్ట్రాన్ని సక్రమంగా పరిపాలిస్తారన్న నమ్మకం లేదన్నారు. ఇలాంటివారిని మనం నాయకులగా ఎన్నుకుంటే రాష్ట్రంలో ఆడపిల్లలు పరిస్థితి దారు ణంగా ఉంటుందని విమర్శించారు. సమాజంలో ఇటువంటి వ్యక్తులను ముఖ్యమంత్రులు, ఎమ్మెల్యేలు అయితే భావితరాలు వారు వారిని స్ఫూర్తిగా తీసుకుంటే నేటి సంప్రదా యం కుటుంబం వ్యవస్థ నాశనం అవుతుందన్నారు. ప్యాకేజీ లు కోసం తమ పార్టీ కార్యకర్తలను తాకట్టు పెడుతున్న ఈ దత్తపుత్రుడు రాజకీయాలు చేయడానికి అర్హత లేదన్నా రు. నాయకత్వం, విశ్వసనీ యత లేని వారిని ఎన్నుకుంటే ప్రజలకు మంచి జరగదు అని సీఎం జగన్ పేర్కొన్నారు. జగనన్న విద్యా దీవెన పథకం కింద పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్‌లో భాగంగా 23-2024 విద్యా సంవత్సరంలో జూలై-సెప్టెంబర్ త్రైమాసికానికి అర్హులైన 8,09,093 మంది విద్యార్థులకు రూ.584 కోట్లు రూపాయలను పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరిగిన కార్యక్రమంలో సీఎం జగన్ బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు.

# టీడీపీ కంచుకోట కుప్పం

**వైసీపీ చేసిన అభివృద్ధి శూన్యం**
**టీడీపీ అధినేత చంద్రబాబు**





అమరావతి,డిసెంబర్29 ( విభారె) ): కుప్పం నియోజకవర్గం టీడీపీకి కంచుకోట అని ఆ పార్టీ అధినేత చంద్రబాబు అన్నారు. టీడీపీ అధికా రంలో ఉన్నప్పుడే కుప్పంలో అభివృ ద్ధి జరిగిందన్నారు. చిత్తూరు జిల్లా కుప్పంలో చంద్రబాబు రెండోరోజు పర్యటిస్తున్నారు. కుప్పం ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద ప్రజలనుంచి వినతులను స్వీకరించి.. శాంతిపురం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడు తూ.. వైసీపీ ప్రభుత్వం కుప్పం నియోజకవర్గానికి ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ అధికారంలో ఉంటే కుప్పంలో హం ద్రీనీవా ద్వారా ప్రతి ఎకరాకు సాగు నీరు అందిచేవారమని చంద్రబాబు పేర్కొన్నారు. రాత్రింబవళ్లు కష్టపడి హంద్రీనీవా ప్రాజెక్టును 87 శాతం పూర్తి చేస్తే.. మిగతా 13 శాతం కూడా పూర్తి చేయని దద్దమ్మ ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని దుయ్యబట్టారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో ఇంతవరకూ.. ప్రాజెక్టులను పట్టించుకున్న పాపాన పోలేదని యద్దేవా చేశారు. రాష్ట్రంలో రైతన్నలను ప్రోత్సహించేందుకు ఏ కార్యక్రమమైనా చేపట్టారా అని చంద్రబాబు ప్రశ్నించారు. ప్రజలకు మంచి చేయాలన్న ఉద్దేశం వైసీపీ నాయకులకు లేదని, ప్రజల్ని దోచుకోవడమే వాళ్ల పని అని విమర్శించారు. ఇసుక, భూములు, మద్యం, నీళ్లపై వీళ్ల కన్ను పడితే మటాష్ అయిపోతాయన్నారు. వైసీపీ నేతలంతా దొంగలు, గజదొంగలని విమర్శించారు.

# గతంలో అంగన్వాడీల 10 డిమాండ్లను అంగీకరించాం

**ప్రతీసారి అంగీకరించలేం: మంత్రి బొత్స**



అమరావతి,డిసెంబర్29( విభారె) : ఆంధ్రప్రదేశ్ లో అంగన్వాడీల నిరసనలు కొనసాగుతున్నాయి. సమ్మె సైరన్ మోగించి వారం గడిచింది. గతంలో ప్రభుత్వ పెద్దలతో చర్చలు జరిపారు అంగన్వాడీ సంఘాలు. అవి సత్ఫలితాలు ఇవ్వలేదు. దీంతో సమ్మె ఉధృతం చేస్తామని, ఎమ్మెల్యేల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు అంగన్వాడీ కార్యకర్తలు. ఇదిలా ఉంటే అంగన్వాడీల నిరసనల పై మంత్రి బొత్స సత్యనారాయణ స్పందించారు. అంగన్వాడీలకు తెలంగాణ ప్రభుత్వం జీతాలు పెంచిన ప్రతి సారీ తమ ప్రభుత్వం పెంచుతుందని ఎప్పుడూ చెప్పలేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ జగన్ సర్కార్ కొలువుదీరిన వెంటనే రూ. 1000 పెంచుతామని హామీ ఇచ్చినట్లు స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే రూ. 10 వేలు ఇచ్చే వారికి రూ. 11 వేలు ఇస్తున్నట్లు వివరించారు. గతంలో జరిగిన సమావేశాల్లో అంగన్వాడీల 10 డిమాండ్లను అంగీకరించామని తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో జీతాలు పెంచే విషయంలో ప్రభుత్వం ఆలోచిస్తోందని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోవాలని సూచించారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తొలిరోజు నుంచి మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని అమలు చేశామన్నారు. టీడీపీ నాయకులు అచ్చెన్నాయుడు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు.

# రెడ్ బుక్ అంశంపై స్పందించిన న్యాయస్థానం

**నారా లోకేష్‌కు నోటీసులు జారీ**

అమరావతి,డిసెంబర్29( విభారె) : రెడ్ బుక్ అంశంపై సీఐడీ అధికారులు తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్?కు నోటీసులు ఇచ్చారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టిన రోజు నుంచి అధికారులు తమను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. అడుగడుగునా తనకు అడ్డు తగులుతున్నారని నిరసనలు కూడా చేశారు. ఈ క్రమంలోనే రెడ్ బుక్ అంశం తెరపైకి వచ్చింది. తనను అడ్డుకున్న అధికారులు, నాయకుల పేర్లను రెడ్ బుక్ లో రాసుకున్నట్లు తెలిపారు లోకేష్. తమ పార్టీ వాళ్లను ఇబ్బంది పెట్టి, అసౌకర్యానికి గురి చేసిన ప్రతి ఒక్కరినీ గుర్తు పెట్టుకుంటానని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వం తమపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. దీనిపై గతంలో కొందరు అధికారులు నారా లోకేష్?పై కంప్లైంట్ చేశారు. రెడ్ బుక్ పేరుతో నారా లోకేష్ తమను బెదిరిస్తున్నారని ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. ఏసీబీ కోర్టు సూచనల మేరకు సీఐడీ అధికారులు లోకేష్?కు శుక్రవారం వాట్సప్?లో నోటీసులు పంపించారు. నోటీసులు అందుకున్నట్లు సీఐడీ అధికారులకు లోకేష్ సమాధానం కూడా ఇచ్చారు. అయితే ఈ కేసు విచారణ జనవరి 9కి వాయిదా వేసింది ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం. యువగళంలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్ర చేపట్టిన నారా లోకేష్ కు కొందరు అధికారులు అడ్డు తగిలారని వారందరిపై తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# 14 రాష్ట్రాల మీదుగా భారత్ న్యాయ యాత్ర

**8న ఖరారుకానున్న రూట్ మ్యాప్**



న్యూఢిల్లీ,డిసెంబర్ 29( విభారె) : దేశ ప్రజలను ఏకం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టబోతున్న భారత్ న్యాయ యాత్రకు సంబంధించి ఏర్పాట్లు ముమ్మరమవుతున్నాయి. ఇప్పటికే 14 రాష్ట్రాల మీదుగా 67 రోజుల పాటు యాత్ర చేయాలని నిర్ణయిం చగా.. దీనికి సంబంధించి ఎగ్జాక్ట్ రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. దీనికి సంబంధించి ముఖ్యనేతల భేటీకి పిలుపునిచ్చింది. ఈ భేటీలో రూట్‌మ్యాప్ తోపాటు లోగో, పాటకు సంబంధించి కూడా నిర్ణయం తీసు కోనున్నారు. జనవరి 8న రూట్ మ్యాప్, జనవరి 12న యాత్రకు సంబంధించిన ప్రత్యేక పాటను విడుదల చేస్తామని చెబుతున్నారు కాంగ్రెస్ నేతలు. ఇప్పటికే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారు. ఈ యాత్ర తీసుకొచ్చిన పాజిటివ్ వైబ్స్ ఇంకా కాంగ్రెస్ క్యాడర్‌లో కంటిన్యూ అవుతూనే ఉన్నాయి. అయితే ఈ సారి దేశంలోని తూర్పు ప్రాంతం నుంచి పశ్చిమ ప్రాంతం వరకు భారత్ న్యాయ యాత్ర చేపట్టనున్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు చేపడుతున్న ఈ యాత్ర మరోసారి సెన్సేషన్ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. వచ్చే ఏడాది జనవరి 14 నుంచి మార్చి 20 వరకు ఈ యాత్ర నిర్వహించనున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. మణిపూర్ నుంచి ముంబై వరకు మొత్తం 6 వేల 200 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగనుంది. ఈ యాత్రలో మహిళలు, యువత, బలహీనవర్గాల ప్రజలను కలిసి మాట్లాడుతారు రాహుల్.మణిపూర్ నుంచి మొదలయ్యే ఈ న్యాయ యాత్ర.. నాగాలాండ్, అసోం, మేఘాలయ, బెంగాల్, బిహార్, ఝార?ండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ మీదుగా సాగి మహారాష్ట్రకు చేరనుంది. ఈసారి మొత్తం 14 రాష్ట్రాల్లోని 85 జిల్లాల మీదుగా ఈ యాత్ర కొనసాగనుంది. అయితే గతంలో మాదిరిగా పూర్తిగా పాదయాత్ర కాకుండా.. ఈ సారి మధ్యమధ్యలో బస్సు యాత్ర కూడా ఉండనుంది.

# ఇన్ చార్జ్‌ల మార్పుపై వైఎస్ఆర్‌సీపీ కసరత్తు

**జగన్ పిలుపుతో తాడేపల్లికి పలువురు ఎమ్మెల్యేలు**

అమరావతి,డిసెంబర్29( విభారె) వైఎస్ఆర్‌సీపీ ఇన్ చార్జ్‌ల మార్పుపై కసరత్తు కంటిన్యూ అవుతోంది. సీఎం జగన్ పిలుపుతో తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయానికి కొంతమంది ఎమ్మెల్యేలు వచ్చారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీ మోపిదేవి వెంకటరమణ, విజయవాడ తూర్పు నియోజకవర్గ నేత దేవినేని అవినాష్‌లకు పిలుపు వచ్చింది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల మార్పులపై సీఎం జగన్ వారితో చర్చించారు. నేతల అభిప్రాయాలు తెలుసుకుని ఇంచార్జ్‌లను ఖరారు చేయనున్నారు. మరోవైపు సీఎం కార్యాలయానికి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా రావడం చర్చనీయాంసమైంది. గిద్దలూరు సహా ప్రకాశం జిల్లాలో పలు నియోజకవర్గాల ఇంచార్జ్‌ల మార్పుపై సీఎంతో చర్చించనున్నారు బాలినేని. ఏపీలో మార్పులు చేర్పులతో వైసీపీ నేతలకు టెన్షన్ పట్టుకుంది. ఎవరి సీటుకు ఎసరు పడుతుందో తెలియని పరిస్థితితో ఆందోళనలో ఉన్నారు. లోపల అసంతృప్తి ఉన్నా సీఎం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని చాలామంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు చెబుతున్నారు. ఎమ్మెల్యే వసంతకృష్ణ ప్రసాద్ సీఎం జగన్ ఏ నిర్ణయం తీసుకున్నా.. ఆయన ఆదేశాల ప్రకారం నడుచుకుంటానని స్పష్టం చేశారు. సీఎంవో నుంచి పిలుపు రావడంతోనే తాను ముఖ్యమంత్రిని కలిశానన్నారు

# సంపాదకీయం

శనివారం 30-12-2023

## మారుతున్న రాజకీయ స్వరూపం !

ప్రశ్నించే గొంతులను వినిపించుకోకపోతే... ప్రజాస్వామ్య ఉనికే ప్రశ్నార్థకమవుతుందని పాలకవర్గాలు గ్రహించలేక పోతున్నాయి. ఈ యేడది పరిస్థితులు,పాలకుల తీరును గమనిస్తే ఇది స్పష్టంగా గమనించ వచ్చు. కేంద్రంలోని బిజెపి కావచ్చు ...లేదా ఉభయతెలుగు రాష్ట్రాల్లోని పాలకులు కావచ్చు..దేశంలోని ఇతర ప్రాంతీయ పార్టీల పాలకులు కావచ్చు..పాలకులుగా ప్రజల ఆందోళనలు అర్థం చేసుకోలేక పోయారు. అందుకు తెలంగాణలో కెసిఆర్ మూల్యం చెల్లించుకున్నారు. తనకు తిరుగులేదని, జాతీయ రాజకీయాల్లో కూడా చక్రం తిప్పుతానని చెప్పి విర్రవీగి చతికిలపడ్డారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పట్టించు కోకుండా ..మళ్లీ మాదే అధికారం అని విర్రవీగిన కెసిఆర్ అహంకారంపై ప్రజలు తిరుగుబాటు చేశారు. ఈ యేడాది చివరలో ఇదో అద్భుత చరిత్రగా మిగిలిపోతుంది. గత ఐదేళ్లలో ధరలు దాడి చేశాయి. ఆర్థిక వ్యవస్థ కుదేలయింది. నిరుద్యోగం గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయింది. స్థూల దేశీయోత్పత్తి జిడిపి బాగా క్షీణించింది. దేశంలోని కార్పొరేట్లు... వ్యాపారులు, భూస్వామ్యులు, బడా విదేశీ పెట్టుబడి దారులు మరింతగా బలపడ్డారు. అంతిమంగా సామాన్యులు బాగా బలహీనపడ్డారు. వీటిని చక్కదిద్దే ప్రయత్నాలు జరగడం లేదు. కేంద్రంలోని బిజెపి మరోమారు అధికారంకోసం అర్రులు చాస్తోంది. తెలంగాణ లో కనీసం పది పార్లమెంట్ సీట్లపై గురిపెట్టింది. మొన్నటి ఎన్నికల్లో కొంతమెరుగైన పరిస్థితిని గమనించి కావచ్చు... బిజెపిలో ఆశలు పుట్టాయి. అందుకే హైదరాబాద్ వచ్చిన అమిత్ షా ఇదే విషయం ఉద్బోధించి వెళ్లారు. ఆశపడడంలో తప్పులేదు. కానీ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చామా లేదా అన్న చర్చ చేయడం లేదు. తెలంగాణలో ప్రజాపాలనకు తెరలేచింది. ప్రజలకు గొంతు విప్పే అవకాశం వచ్చింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం...ప్రజల్లో ఓ రకమైన భరోసా దక్కడం..గత పాలకుల పాపాలు బయటపడం జరిగింది. కానీ ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం దేశంలో వస్తున్న మార్పులను గమనించడం లేదు. ఎదుటి పార్టీలను అణచివేయడం...డబ్బులను పప్పుబెల్లాల్లా పందేరం చేయడంతో తన అధికార పీఠాన్ని పదిలం చేసుకోవచ్చన్న ధీమాతో రాజకీయాలు చేస్తున్నారు. ఎపిలో కూడా కాంగ్రెస్ పావులు కదుపుతోంది. షర్మిలను రంగంలోకి దింపడం ద్వారా పోయిన ప్రతిష్టను పొందాలని చూస్తోంది. ఇది సాధ్యమా కాదా అన్నది ముమ్ముందు తేలనుంది. అయితే పాలకులు మాత్రం ప్రజలు సమస్యలు తమ ఎజెండాలో లేవన్న స్థిరాభిప్రాయంలో ఉన్నారు. ఇకపోతే మోడీని వ్యతిరేకించే శక్తులు ఏకం కావడం మొదలయ్యింది. ఏకపక్ష నిర్ణయాలతో మోడీ ప్రజాభి ప్రాయాలను తుంగలో తొక్కుతున్నారు. ఇటీవల మూకుమ్మడిగా పార్లమెంటులో ఎంపిల సస్పెన్షన్ బిజెపి అనుసరిస్తున్న నిరంకుశ విధానాలకు పరాకాష్టగా చూడాలి. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర రాజకీయ ప్రయోజనాలు ఇచ్చిందనడానికి కర్నాటక, తెలంగాణ పరిణామాలు నిదర్శనంగా చూడాలి. ప్రత్యామ్నాయ రాజకీయ ఆలోచనా విధానంపై చర్చకు అవకాశం ఇచ్చింది. ఇండియాకూటమిలో ఎన్ని లుకలుకలు ఉన్నా కాంగ్రెస్ కేంద్రంగా విపక్షాలు కలసి వెళ్లని పరిస్థితి ఏర్పడింది. ప్రజాస్వామ్యంలో ఎక్కడో ఒకచోట ప్రశ్నించే తత్వం రావాలి. కేంద్రంలోని బిజెపిని ఢీకొనేందుకు వివిధ రాష్ట్రాల్లో ప్రత్యామ్నాయ శక్తులు సమాయత్తమవుతున్నాయి. అయితే పాలనలో ఉన్న వివిధ రాష్ట్రాల్లోని ప్రాంతీయపార్టీలు తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ.. కేవలం మోడీవైపు వేలెత్తి చూపుతున్నాయి. దీనిని కూడా ప్రజలు స్వాగతించరని గుర్తించాలి. నిజానికి స్థానిక ప్రభుత్వాలపై ప్రజలు ధిక్కార స్వరాలు వినిపిస్తున్నాయి.. బిహార్‌లో బిజెపి ప్రభుత్వాన్ని వదిలించుకుని మహాకూటమి సర్కార్ ఏర్పాటు చేసిన నితీశ్ కుమార్ వ్యవహారశైలి కూడా పెద్దగా ఆశాజనకంగా లేదు. ఢిల్లీలో బిజెపి ఉ ధృతిని అడ్డుకుని పంజాబ్,ఢిల్లీల్లో పాగా వేసిన అరవింద్ కేజ్రీవాల్ మరోవైపు సవాల్ చేస్తున్నా..ఆయన అనుచరులు కూడా పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయారు. తన ప్రాంతీయ పార్టీని జాతీయ పార్టీగా మార్చి కేసీఆర్ కూడా బిజెపిపై సవాళ్లు విసిరి చతికిల పడ్డారు. రాజకీయంగా చూస్తే, గడచిపోతున్న సంవత్సరం అంతా మోదీ సారథ్యంలోని భారతీయ జనతా పార్టీకి పెద్ద విజయాలనే అందించింది. తెలంగాణ మినహా మూడు రాష్ట్రాల్లో అధికార పగ్గాలు చేపట్టారు. ఆయా రాష్ట్రాల్లో సాధించిన విజయాలే 2024లో జరిగే ఎన్నికల్లో బిజెపి తిరిగి జాతీయ స్థాయిలో అధికారం చేజిక్కించు కుంటుందన్న ధీమాలో బిజెపి నేతలు ఉన్నారు. అందుకే బిజెపి తన పూర్తి దృష్టిని ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రీకరించింది. ప్రతిపక్షాలు నరేంద్రమోదీ సారథ్యంలోని బిజెపితో హోరాహోరీగా పోరాడు తున్నాయి. అయినా పెద్దగా విజయం సాధించడం లేదు. 2024 నాటికి కాంగ్రెస్ జాతీయ స్థాయిలో బిజెపితో తలపడేందుకు సన్నద్ధం కాగలుగుతుందని తహతహలాడుతోంది. పదేళ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ బిజెపి ఎందుకో దేశంలోని సామాన్యులను నేటికీ దరిచేర్చుకోవడం లేదు. ప్రధాన సమస్యలపై స్పందిం చడం లేదు. ఆర్థిక సమస్యలను,ధరల పెరుగుదలను పట్టించుకోవడం లేదు. 2024 ఎన్నికలకు జాతీయ స్థాయిలో బిజెపి వ్యతిరేక పక్షాలు ఏ రూపంలో వస్తాయన్నదానికి స్పష్టత లేదు. సిబిఐ,ఈడీలతో పాటు అనేక వ్యవస్థల్నీ బిజెపి పెద్ద ఎత్తున ఉపయోగిం చుకుని ప్రత్యర్థుల్ని నిర్వీర్యం చేస్తోందన్న ఆరోపణలు పెరిగాయి. ప్రతిపక్షాలకు చెందిన ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు, ఇతర నేతలపైనే 95 శాతం పైగా సిబిఐ కేసులున్నాయి. ఇకపోతే ఏడాది చివరలో మరోమారు కరోనాకొత్త వేరియంట్ భయపెడుతోంది. ఇప్పటికీ దీనిపీడ విరగడ అయ్యిందన్న ధీమా రావడంలేదు. ఈ కారణంగా 2023 సంవత్సం ప్రజలకు ఎలాంటి ఆనందాన్ని ఇవ్వలేదు.

# ఆత్మగౌరవ గర్జన పత్రాలు విడుదల



విభారె న్యూస్ డిసెంబర్ 29 కర్నూలు.కర్నూలు లో రాజీవిహార్ సెంటర్ డాక్టర్ బాబా అంబేద్కర్ భవన్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ అధ్యక్షులు కురువ నగేష్ ఆధ్వర్యంలో బహుజన రిజర్వేషన్ ఆత్మగౌరవ గర్జన కరపత్రాలు చీఫ్ గెస్టు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు ఆయన చేతులు మీదుగా. ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు మహిళ నాయకురాలు అందరూ కలిసి ఘనంగా విడుదల చేయడం జరిగినది ఈ సమావేశంలో జేఏసీ అధ్యక్షులు కురువ నగేష్ మాట్లాడుతూ జనవరి పదో తేదీన బుధవారము ఉదయము 10:00 నుండి ఐదు గంటల వరకు బహుజన రిజర్వేషన్ ఆత్మగౌరవ సింహ గర్జన కార్యక్రమం జరుగును ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు ప్రజాసంఘాలు కుల సంఘాలు విద్యార్థి సంఘాలు మహిళ సంఘాలు లాయర్ సంఘాలు అసోసియేషన్ సంఘాలు ఉద్యోగ సంఘాలు అందరూ వచ్చి ఈ కార్యక్రమం విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము దీనికి ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్ జాతీయ మాదిగ మందకృష్ణ నక్కలగుట్ట ఫౌండేషన్ అధ్యక్షులు నక్కల మిట్ట శ్రీనివాసులు సౌత్ ఇండియా ఓబిసి అధ్యక్షులు జబ్బల్ శ్రీనివాస్ కర్ణాటక రాష్ట్రం అఖిల భారత అంబేద్కర్ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిన్న రావు తెలంగాణ. హైదరాబాద్ మాజీ ఎస్పీ షాషావలి ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ యు జ్ఞానవతి గుంటూరు మానవ హక్కుల సంగం దేవి ఎంపిటిసి పంచలింగాల నాగరాజు జడ్పీటిసి పర్ల సుంకన్న మాజీ గొర్ల సహకార చైర్మన్ లాయర్ మురళి మనోహర్. గొర్ల సహకార చైర్మన్ మాజీ. బసపురం శ్రీనివాసులు విశిష్ట అతిథులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్య చీఫ్ గెస్ట్ హిందూపురం ఎంపీ గోరంట్ల డాక్టర్. డాక్టర్ సంజీవ్ కుమార్ మాజీ. ఎంపీ బుట్ట రేణుక మంత్రివర్యులు మూలింటి మారెప్ప కర్నూలు ఎమ్మెల్సీ కే.ఈ. ప్రభాకర్ ఎమ్మెల్సీ బిటి నాయుడు కర్నూలు నగరం మేయర్ బి వై రామయ్య కర్నూలు శాసన సభ్యులు ఆఫీజ్ ఖాన్ పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యులు.కాటసాని రాంభూపాల్ రెడ్డి కోడుమూరు నియోజవర్గం శాసన సభ్యులు మాజీ ఎమ్మెల్యే మురళి కర్నూలు మాజీ ఎమ్మెల్యే శాసన సభ్యులు కోడుమూరు నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే రాధాకృష్ణ మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ఆల్ కాలీస్ పారిశ్రామికవేత టీజీ భరత్ విద్యాసంస్థల అధినేత ఆదిమూల సతీష్ రక్షా హాస్పిటల్ అధినేత కురువ నాగరాజు అమ్మ లియో హాస్పిటల్ అధినేత డాక్టర్ ప్రసాద్ హార్ట్ ఫౌండేషన్ హాస్పిటల్ చంద్రశేఖర్ ఆర్ఆర్ హాస్పిటల్ అధినేత బాల మద్దయ్య శంకర కాలేజీ అధినేత తిమ్మయ్య సార్ గొర్రెల సహకార సంక్షేమ సంఘం రాష్ట్ర చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిని వెంకటరాముడు ఏపీ హైకోర్టు లాయర్ వై జయరాజు మాజీ ఎంపీ అహ్మద్ అలీ ఖాన్ బళ్లారి. డిప్యూటీ మేయర్ శశికళ పాల్గొంటారు ఈ కార్యక్రమం పాల్గొన్నవారు బహుజన విద్య పంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయ్య మైనార్టీ జిల్లా నాయకులు. ఖాజా హుస్సేన్ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అయ్యన్న యాదవ్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ జిల్లా నాయకులు షఫీ ఉల్లా మహిళా సంఘం జిల్లా నాయకురాలు గొందిపర్ల మాలతి కురువ సంఘం జిల్లా నాయకులు రాజు. ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు సురేష్ ఎస్టి సంగం జిల్లా నాయకులు రవి కుల సంఘం నాయకులు ప్రజా సంఘం నాయకులు. లాయర్ సంగం నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది తేది 29/12/2023 ఉదయం 11 గంటలకు.

# విజయవంతంగా ముగిసిన నంది బాలోత్సవాలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 29 - నంది బాలోత్సవాలు ఉత్సాహంగా విజయవంతంగా ముగిశాయి.శుక్రవారం నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ లో డి. క్రాంతికుమార్ అధ్యక్షతన జరిగిన బాలోత్సవల్లో మాజీ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డా. రాకేష్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది రామచంద్ర రావు అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. ముఖ్యతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూసాంప్రదాయ కళలతో పాటు రాయలసీమ ప్రాంత కళలను ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుత కార్పొరేట్ ప్రపంచంలో మరుగున పడిపోతున్న జానపదం పద్యాలు, జానపద నృత్యలు, మన సాంప్రదాయ కళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేటి సమాజంలో పిల్లలు సెల్ ఫోన్ లకు బాగా అలవాటు పడిపోయారని,ఈ తరుణంలో వారికీ ఇలాంటి సాంస్కృతిక పోరాటాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ మాట్లాడుతూ పిల్లలలో దాగి ఉన్న తన టాలెంట్ ను బయటకు తీయడం కోసం బాలోత్సవం పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లలు ఎంత ఉత్సాహంగా పాల్గొంటారు. అనంతరం అమరావతి బాలోత్సవం కార్యదర్శి యూ వి రామ రాజు, కర్నూలు బాలోత్సవం కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థినీ విద్యార్థుల సృజనాత్మకతను పెంచడానికి అన్ని రంగాలలో విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో .జరుగుతున్న రెండు రోజుల పిల్లల పండగలో వేలాదిమంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నారని విశేష స్పందన వచ్చిందన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రత్యేక బాలోత్సవాలు జరపాలన్నారు.నంది బాలోత్సవం ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి జి. నగేష్ మాట్లాడుతూ నంది బాలోత్సవాల్లో దాదాపు 3000 వేల మంది విద్యార్థులు పాల్గొన్నరన్నారు. రెండు రోజుల పాటు జరిగిన కార్యక్రమంలో కోలాటం, శాస్త్రీయ నృత్యం, అకాడమిక్ కార్యమాలు తెలుగులో మాట్లాడటం, వేషాధారణ,మట్టి బొమ్మలు, జానపద కళలు, క్విజ్,వ్యాస రచన పోటీలు లతోపాటు దాదాపు 39 రకాల కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో నంది బాలోత్సవ ఆహ్వాన సంఘం గౌరవ సలహా దారులు బి. రామరాజు,ఆర్గనైజింగ్ కార్యదర్శి డి. మౌలాలి, సభ్యులు కిరణ్, కిషోర్, భాస్కర్, జానవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డా.నాగరాజు, మాణిక్యం శెట్టి,జానవిజ్ఞాన నాయకులు గోపాల్,యూ టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్,సుధాకర్,నంది బాలోత్సవం సభ్యులు నరసింహ, బాలవెంకట్,శివ,సిద్దు, తదితరులు పాల్గొన్నారు.విజేతలకు బహుమతులు అందజేసిన అతిధులు. అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ సీనియర్స్ సబ్ జూనియర్స్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిధులు మెమెంటోలను ప్రధానం చేశారు.

# ప్రజా సాధికార యాత్ర కాదు.. వైకాపా అహంకార బస్సు యాత్ర : ఇండియన్ ముస్లిం లీగ్




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 29-నంద్యాల గాంధీచౌక్ లో ప్రజా సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహించడం జరుగుతున్నదని ఈ యాత్ర వైసిపి అహంకార యాత్రలా కనపడుతుందని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఐయుఎంఎల్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆ పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మౌలానా అబ్దుల్ సలాం, రాష్ట్ర వైఎస్ ప్రెసిడెంట్ మౌలానా రఫీవుద్దీన్ లు మాట్లాడుతూ వైయస్సార్ సిపి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి ఏ ఒక్క హామీ కూడా పూర్తి చేయలేదని, ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీలు కూడా ఏ ఒక్కటి పూర్తి చేయలేకపోయారని, దుల్హన్ పథకం, విదేశీ విద్య, వక్ఫ్ బోర్డు ఆస్తులు కాపాడటం, ఇస్లామిక్ బ్యాంక్ ఇలాంటివెన్నో నెరవేర్చలేదని పేర్కొన్నారు. ప్రత్యేక హోదా, సారా నిషేధం, ఉద్యోగుస్తులు, అంగన్వాడీల వేతనాలు పెంచకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. నంద్యాలలో ముస్లిం మైనార్టీలకు ఏమి చేశారో చెప్పి బస్సు యాత్ర చేపట్టాలని డిమాండ్ చేశారు.

# గూడూరునగరంలో బూతు కమిటీల సమావేశం



విభారె న్యూస్ కర్నూలు మా ప్రతినిధి డిసెంబర్ 29-భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ గూడూరు అర్బన్ నందు బూతు కమిటీల సమావేశం నిర్వహించా నిర్వహించిన సమావేశంలో కోడుమూరు అసెంబ్లీ కో కన్వీనర్ వేల్పులగోపాల్ మాట్లాడుతూ రానున్న 24 ఎలక్షన్లోని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ బూత్ అధ్యక్షులు బూత్ కమిటీలు త్వరగా పూర్తి చేయాలని అలాగే శక్తికేంద్ర అధ్యక్షులను కూడా పూర్తి చేయాలని మన భారత ప్రధాని శ్రీనరేంద్రమోడీ యొక్క సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యే విధంగా మనమంతా కలిసికట్టుగా ముందుకు తీసుకెళ్లి ప్రజల అభ్యున్నతికి తోడ్పడాలని అన్నారు ఈకార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి మల్లేష్ నాయుడు సురేష్ బూతుల సభ్యులు గోకారి లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ హెల్త్ వర్కర్ కాశమ్మ కుటుంబీకులకు 2 లక్షల ఎక్స్ గ్రేషియా



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 29-నంద్యాల పట్టణం 22 వ వార్డు రైతు నగరానికి చెందిన పబ్లిక్ హెల్త్ వర్కర్ కాశమ్మ ఈ నెల 9వ తేదీన అనారోగ్య కారణంతో మృతి చెందగా, ఆవెం కుటుంబీకులకు 2 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కును మునిసిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డి, మునిసిపల్ అసిస్టంట్ కమీషనర్ వెంకట దాస్, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి, వార్డ్ కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి, శానిటేషన్ సూపర్వైజర్ లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

# 37- వార్డు లో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 29- శుక్రవారం 37 వార్డులో ఆడుదాం ఆంధ్ర పోటీలలో భాగంగా వైయస్సార్ నగర్ ఓపెన్ సైట్ నందు 37 వ వార్డు నందమూరి నగర్ కు చెందిన మహిళలకు కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల యందు మహిళలు అత్యంత ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. నగర్ కబడ్డీ టీం 1 వారు టీం 2 పై గెలుపొందడం 29-21 పాయింట్స్ తేడాతో గెలవడం జరిగింది. ఈ కార్యక్రమం నందు వార్డు ఇన్చార్జి శ్రీ యూసఫ్ గారు, వార్డు పరిపాలన కార్యదర్శి వెంకట సుధాకర్ ,వార్డు సెక్రట రీలు ,వాలంటరీలు , వ్యాయామ ఉపాధ్యాయులు, వార్డు ప్రజలు పాల్గొనడం జరిగింది.



## ఎన్నికలకు పాఠశాలలను సిద్ధం చేయండి

అమరావతి,సాధారణ ఎన్నికల కోసం పాఠశాలలను సిద్ధం చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్ జరిగే స్కూల్స్ లో వసతులు కల్పించాలని ఆదేశించి, స్కూల్ మెయింటెనెన్సు ఫండ్(ఎ్రాఓఈ) తో పోలింగ్ రోజు అవసరమైన వసతులు కల్పించాలని సూచించింది. జనవరి 31 లోగా పాఠశాలలను సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

## ఇద్దరు యువకులు దుర్మరణం

డోన్ ప్యాపిలి మండలం లోని పిఆర్ పల్లి గ్రామం దగ్గర జరిగిన సంఘటనలో వైసీపీ వారి పబ్లిసిటీ కి సంబంధించిన ఫ్లెక్సీలు కట్టే కార్మికులు యువకులు ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. ఒకరు అక్కడే చనిపోగా మరొకరు హాస్పిటల్ లో చనిపోయారు వీరిలో ఒకరు మైనర్ అని తెలుస్తుంది. ప్యాపిలి మండలం పి ఆర్ పల్లె గ్రామం వద్ద ఫ్లెక్సీలు గ్రామ గ్రామానికి కట్టుకుంటూ వెళ్లే వాహనం వెనుక భాగంలో కూర్చున్న యువకులపై ఫ్లెక్సీలు పడటంతో వాహనం నుండి క్రిందపడి యువకులు చనిపోయారు.

## . రెండుకేసుల్లో గంజాయి స్వాధీనం..ఐదుగురు అరెస్టు

చింతూరు,చింతూరు మండలం మోతుగూడెం లో 3 లక్షలు విలువచేసే గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. రెండు వేరువేరు కేసుల్లో 60 కేజీల గంజాయి సీజ్ చేసారు. ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసారు. మోతు గూడెం పోలీస్ స్టేషన్ చెక్పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలు తనకి చేపట్టగా, రెండు వేరు వేరు కేసులలో కారు మరియు ద్విచక్ర వాహనంలో లో 3 లక్షలు విలువచేసే 60 కేజీల గంజా యిని అక్రమంగా తరలిస్తుం డగా పట్టుకున్నారు. ఈ గంజాయి సీలేరు దారకొండ నుండి విజయవాడ ఉత్తర ప్రదేశ్ తరలిస్తుండగా పట్టుకున్నామని, 5 గురు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కి తరలించామని సబ గోపాలరావు తెలిపారు.

## టీడీపీ అధినేత చంద్రబాబు బహిరంగ సభల షెడ్యూల్ విడుదల

అమరావతి టీడీపీ అధినేత చంద్ర బాబు నాయుడుజనవరి 5 నుంచి 29 వరకు బహిరంగ సభలలో పాల్గొంటున్నారు. 25 పార్లమెంటు స్థానాల్లో 25 బహిరంగ సభలకు టీడీపీ ప్లాన్ చేసింది. ప్రతి బహిరంగ సభకు లక్ష మంది హాజర య్యేలా టీడీపీ ప్రణాళిక రూపోందిం చింది. జనవరి 5 న ఒంగోలు పరిధి లోని కనిగిరి లో బహిరంగ సభ వుంటుంది. ఆళ్లగడ్డ, జనవరి 10 న పెద్దాపురం, టెక్కలి, జనవరి 11 నరసరావుపేట లో బహిరంగ సభలు నిర్వహిస్తారు. జనవరి 29 నాటికి 25 సభలు పూర్తి చేసేలా రూట్ మ్యాప్ పై కసరత్తు చేస్తున్నారు.

## కొవిడ్ కలకలం

### రుయా ర్యాపిడ్ పరీక్షల్లో నలుగురికి పాజిటివ్

తిరుపతి,తిరుపతిలో మరో సారి కరోనా కలకలం రేపింది. రూయా అసుపత్రి లో గురు వారం చేసిన కొనిన ర్యాపిడ్ పరీక్షల్లో నలుగురికి పాజిటివ్ నిర్ధారణ కావడంతో వైద్యాధికారులు ఉచిక్కిన డ్డారు. రాష్ట్రాల్లో వస్తున్న కొవిడ్ కిసులను దృష్టిలో ఉండుకని వైద్య ఆరోగ్య శాఖ తిరుపతి పరిధిలో లో పరీక్షా కేంద్రాలను అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఈ క్రమంలో గురువారం రుయాస్పత్రిలో 20 మందికి పైగా రాపిడ్ పరీక్ష చేశాడు. నలుగురికి పాజీవ్ వచ్చింది. వీరిలో ముగ్గురు. తిరుపతికి చెందిన వారు. కాగా అందులో ఒకరు రెండు రోజులుగా ఎం ఎం వారులో చికిత్స పొందుతున్నారు.

# టీడీపీ, వైసీపీల్లో వింత పరిస్థితి

## సెకండ్ లీడర్స్..రెబల్



విజయవాడ, డిసెంబర్ 29,గెలుపే లక్ష్యంగా పావులు కదువుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకుంటున్న నిర్ణయాలు ఆశావాహుల్లో సరికొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యేల పనితీరును సర్వేల ద్వారా తెలుసుకుంటూ అవసరమైతే వారిని మార్చేందుకు కూడా వెనుకాడటం లేదు. నేరుగా వారికే మార్పు తప్పదని తేల్చి చెప్పేస్తోంది. ఈ న్యూస్ తెలుసుకుంటున్న ద్వితీయ శ్రేణి నేతలు రేసులో ఉండేందుకు తహతహలాడుతున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్ లేదనే చెప్పడంతో ఆయా నియోజకవర్గాల్లో ఆశావాహులు భారీగా పెరిగిపోతున్నారు. వీరిలో ద్వితీయ శ్రేణి నాయకులు ఎక్కువగా ఉంటున్నారు. ఇన్నాళ్లూ బలం అనుకొని నామినేటెడ్ పదువులకు రికమండ్ చేసిన సిట్టింగ్ ఎమ్మెల్యేకే పోటీ అవుతున్నారు. టికెట్ రేసులో నామినేటెడ్ పదవులు పొందిన వారు, స్థానిక సంస్థల నుంచి ఎన్నికైన వారే అధికంగా ఉండడం సిట్టింగ్‌లకు పెద్ద తలనొప్పిగా మారిందట. పార్టీ బలోపేతాని వచ్చే ఎన్నికల్లో తన విజయం కోసం పని చేస్తారని అవకాశం కల్పిస్తే తమకే పోటీగా మారుతున్నారని నేతలు ఆగ్రహంతో ఉన్నారని టాక్ . నమ్మి పదవులిస్తే వెన్నుపోటు పొడుస్తారా అంటూ ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్ ఐ.పోలవరం నాయకులపై మండిపడ్డారు. పేరు ప్రస్తావించకపోయినా ఈ వ్యాఖ్యలు చేసింది ఈ నియోజకవర్గానికి చెందిన ఏఎంసీ ఛైర్మన్, ఐ.పోలవరం జడ్పీటీసీని ఉద్దేశించి అని అందరికీ తెలిసిందే. రెండు రోజుల క్రితం ముమ్మిడివరం ఏఎంసీ ఛైర్మన్ శివరామకృష్ణ ముమ్మిడివరం నియోజకవర్గం నుంచి తాను పోటీకు సిద్ధం అని కామెంట్ చేశారు. ఐ.పోలవరం జడ్పీటీసీ కూడా పోటీకి సిద్ధమని సంకేతాలిస్తున్నారు. అందుకే ఎమ్మెల్యే పొన్నాడ అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు దక్కవన్న సంకేతాలతో ద్వితీయ శ్రేణి నేతలు అవకాశం కల్పిస్తే సిద్ధమన్న అంటున్నారు. ఇప్పటికే తమ అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలంటూ పార్టీ అధిష్ఠానం వద్ద రాయబారాలు నెరుపుతున్నారు. పి.గన్నవరం నియోజకవర్గం నుంచి అయినవిల్లి జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాస్‌తోపాటు మరికొందరు పోటీకి సిద్ధమని చెప్పేశారట. అమలాపురం నియోజకవర్గంలోనూ పలువురు నేతలు తాడేపల్లికి క్యూ కడుతున్నారు. ఇప్పటికే అమలాపురంలో ముగ్గురు నేతలు అవకాశం కల్పిస్తే పోటీ చేసేందుకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామన్న సంకేతాలు పంపించారట. వైసీపీలోనే కాదు టీడీపీలో కూడా ద్వితీయశ్రేణి నాయకత్వం టిక్కెట్టు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. నియోజకవర్గ ఇంచార్జ్‌లుగా వ్యవహరిస్తున్న టీడీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు తలలు పట్టుకుంటున్నారట. పార్టీ అవకాశం ఇస్తే పోటీలో ఉంటామని బహిరంగంగా ప్రకటించడం, వారికి అనుకూలంగా పార్టీ క్యాడర్‌లోను చీలిక రావడం తలనొప్పిగా మారిందట. అమలాపురం నియోజకవర్గంలో ఇంచార్జ్‌గా అయితాబత్తుల ఆనందరావు వ్యవహరిస్తున్నారు. ఇక్కడ టీడీపీ నుంచి ఆశావాహులు సంఖ్య బలంగానే కనిపిస్తోంది.. నలుగురు నాయకులు పోటీకి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. పి.గన్నవరం నియోజకవర్గంలో ఇంచార్జ్‌గా హరీష్‌మాధూర్ ఉన్నారు. ఇక్కడి నుంచి ముగ్గురు రెడీ అంటున్నారు. ముమ్మిడివరం కాకినాడ రూరల్ నుంచి ద్వితీయశ్రేణి నాయకులు పోటీకి సిగ్నల్ ఇస్తున్నారు. ఇలా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో దాదాపు 10 నియోజకవర్గాల్లో ద్వితీయశ్రేణి నాయకత్వం బరిలో నిలిచేందుకు కాలు దువ్వుతోంది.

# గెలిచే అవకాశం లేని వారికి నో టిక్కెట్లు

విజయవాడ, డిసెంబర్ 29, ఏపీలో అధికార వైఎస్సార్సీపీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు సాధారణ ప్రజానీకంలో సైతం ఆసక్తి కలిగిస్తున్నాయి. పలు నియోజక వర్గాల్లో అభ్యర్థుల మార్పు, స్థాన చలనం, కొత్తవారికి సీట్లు అంటూ పూటకో ప్రచారం జరగడం అందరినీ ఆకర్షిస్తోంది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 151మంది ఎమ్మెల్యేలు వైసీపీ నుంచి గెలిచారు. నాలుగున్నరేళ్ల తర్వాత వారిలో మూడో వంతు మందికి ఖచ్చితంగా స్థాన చలనం, సీటు దక్కకపోవడం వంటి కష్టాలు ఎదురయ్యాయి. దీనికి ఎమ్మెల్యేల స్వీయ తప్పిదాలే కారణంగా కనిపిస్తోంది. అసంతృప్తి ఎదుర్కొంటున్న ప్రజా ప్రతినిధుల్లో చాలా మంది అధికారంలో ఉన్న నాలుగేళ్లలో ఏ మాత్రం పట్టించుకోకపోవడం ప్రధాన సమస్యగా మారింది. దీనికి తోడు ఎవరికి వారు సొంతంగా అనుచరుల్ని ఏర్పాటు చేసుకుని అందినకాడికి సంపాదించుకునే పనిలో నిమగ్నమై నియోజక వర్గాలను పట్టించుకోవడం మానేశారు. ప్రధానం పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున అసంతృప్తి మూటగట్టుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు అసంతృప్తి ఎదుర్కొంటున్న నియోజక వర్గాల్లో సమస్యలు ఒకే తరహాలో ఉంటున్నాయి. గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి లేకపోవడం, సంక్షేమ పథకాలకు మాత్రమే పరిమితం కావడం, రోడ్లు, డ్రెయిన్లు, పారిశుధ్యం, తాగునీరు వంటి కనీస సౌకర్యాల విషయంలో ఎమ్మెల్యేలు శ్రద్ధ తీసుకోకపోవడం వారికి శాపాలుగా మారాయి. పట్టణ ప్రాంతాల్లో అయితే ఎమ్మెల్యేలు నియోజక వర్గాలను తమ సామంత రాజ్యాలుగా భావించారు. టౌన్‌ప్లానింగ్, మునిసిపాలిటీలు, కార్పొరేషన్ అనుమతులతో సంబంధం లేకుండా సొంత ఇల్లు కట్టుకోవాలంటే ఎమ్మెల్యే అనుచరులకు కప్పం కట్టుకోవాల్సిన పరిస్థితులు కల్పించారు. ప్రైవేట్ సైన్యాలను ఏర్పాటు చేసుకుని అందినంత వసూలు చేశారు. మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో మధ్య తరగతి ప్రజలు ఇల్లు కట్టుకోవాలంటే భయపడే పరిస్థితులు కల్పించారు. ఇంటి ముందు నిర్మాణ సామాగ్రి కనిపిస్తే బలవంతపు వసూళ్లు సాధారణం అయిపోయాయి. ఎమ్మెల్యేలకు కీలక అనుచరులుగా ఉన్న కార్పొరేటర్లు వారి చెప్పు చేతల్లో ఉండే చోటా నాయకులతో ఈ వసూళ్ల దందా నడిపించారు. ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో ఎమ్మెల్యేలను పూర్తి స్థాయిలో అదుపాజ్ఞల్లో ఉంచారు. వాలంటీర్లతో కూడిన సచివాలయ వ్యవస్థ, ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించడం వంటి కార్యక్రమాలకు తమ ప్రమేయం లేకుండా పోతోందని చాలా మంది గగ్గోలు పెట్టారు. వాలంటీర్లను తమకు అనుసంధానించాలని ఒత్తిడి చేయడంతో చాలా చోట్ల ఎమ్మెల్యేల పతనం ప్రారంభమైంది. కోవిడ్ తర్వాత చాలా నియోజక వర్గాల్లో ప్రైవేట్ దందాలకు ప్రజాప్రతినిధులు తెరతీశారు. ఇక నామినేటెడ్ పోస్టుల్లో పార్టీ కోసం పనిచేసిన వారిని కాకుండా తమ అక్రమాలకు అండగా నిలిచే వారికి పెద్ద పీట వేశారు. చివరకు దేవాలయాల పాలకమండళ్లలో సైతం రౌడీషీటర్లు, క్రికెట్ బెట్టింగ్ నేరాలకు పాల్పడిన వారు, కాల్ మనీ వ్యాపారులకు కొంతమంది అవకాశం కల్పించారు. ఇలాంటి తప్పిదాలన్నీ ఎమ్మెల్యేలకు చుట్టుకున్నారు. ఎన్ని సర్వేలు చేసినా వారికి గెలిచే అవకాశాలు లేవని తేలడంతో కొత్త ముఖాలతో ఎన్నికలకు వెళ్లేందుకు వైసీపీ సిద్ధం అవుతోంది. 2019 ఎన్నికల్లో గెలిచిన వారిలో చాలా మంది ఎమ్మెల్యేలు స్థానికంగా బలం లేకపోయినా, వైసీపీ హవాలో గెలిచిన వారే కావడంతో ఈ సారి కూడా అలాంటి అదృష్టమే వరిస్తుందని వైసీపీ భావిస్తోంది. ఇది ఎంతమేరకు ఫలిస్తుందో చూడాలి. దీంతో పాటు సామాజిక సమీకరణలు, ఓటు బ్యాంకుల ఆధారంగా నియోజక వర్గాలకు అభ్యర్థులను ఖరారు చేస్తోంది.

# ఈ సారి 60 కొత్త ముఖాలు

విజయవాడ, డిసెంబర్ 29, ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల కోసం అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికపై సీఎం జగన్ కసరత్తు వేగవంతం చేసారు. సుమారు 60 స్థానాలకు కొత్త ముఖాలు రానున్నాయి. ఇప్పటికే పలు స్థానాలకు ఇంచార్జిలు మార్పు చేసిన వైసీపీ అధినేత.. మరిన్ని స్థానాలకు ఇంచార్జిలు ప్రకటించే దిశగా కసరత్తు చేస్తున్నారు. పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లతో సమావేశంలో సీట్ల ప్రకటనపై కీలక నిర్ణయం తీసుకున్నారు వైసీపీ అధినేత వచ్చే ఎన్నికల కోసం అభ్యర్థుల ఎంపిక పై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టారు సీఎం జగన్. ఇప్పటికే 11 స్థానాలకు ఇంచార్జిల మార్పుతో మొదటి జాబితా ప్రకటించిన వైసీపీ అధిష్టానం. మలివిడత జాబితా కోసం కసరత్తు చేస్తోంది. మొదటి లిస్ట్ తర్వాత ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతో పాటు రాయలసీమకు చెందని పలువురు ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశమయ్యారు సీఎం జగన్. సీటు ఎందుకు ఇవ్వలేకపోతున్నదనే దానిపై సర్వే నివేదికలను అభ్యర్థుల ముందుంచారు. పార్టీ అధికారంలోకి రాగానే సీటు కోల్పోయిన వారందరినీ ఆదుకుంటామని చెప్పుకొస్తున్నారు. వారం క్రితమే రెండో లిస్ట్ విడుదల అవుతుందని అందరూ భావించినప్పటికీ కాస్త ఆలస్యం అయింది. తాజాగా బుధవారం తాడేపల్లి కేంద్రంగా కీలక సమావేశాలు జరిగాయి. నిన్న ఉదయం నుంచి సాయంత్రం వరకూ అభ్యర్థుల ఎంపికపైనే సీఎం ఫోకస్ పెట్టారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర రాయలసీమకు చెందిన ఎమ్మెల్యేలు సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. ఇలా క్యాంప్ ఆఫీస్ కి వచ్చిన వారిలో చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్, విశాఖ సౌత్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్,కొట్టు సత్యనారాయణ, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, పెనుకొండ ఎమ్మెల్యే శంకర నారాయణ, కదిరి ఎమ్మెల్యే సిద్దా రెడ్డితో పాటు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్ ఉన్నారు. సీఎం నిర్ణయం ఎలా ఉన్నా పార్టీ గెలుపుకోసం పనిచేస్తామని ఎమ్మెల్యేలు చెబుతున్నారు. తాను మాత్రం నియోజకవర్గం అభివృద్ధి పై చర్చించేందుకే క్యాంప్ ఆఫీస్ కు వచ్చానన్నారు ధర్మశ్రీ.. తనకు చోడవం టిక్కెట్ వస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. సీఎం క్యాంప్ ఆఫీస్ లు ఎమ్మెల్యే లు క్యూ కడుతుండగా మరోవైపు ప్రకాశం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డితో ఆ జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. మంత్రి సురేష్, ఎమ్మెల్యే బాలినేని, ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి ఉన్నారు. కొండెపి సీటు అంశంపై చర్చించినట్లు తెలిసింది. ఇక సాయంత్రం పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లతో సీఎం జగన్ సమావేశమయ్యారు. వచ్చే నెలలో అమలు చేసే కీలక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలని దానిపై దిశానిర్దేశం చేసినట్లు సజ్జల చెప్పారు. పార్టీ అభ్యర్థుల ఎంపికపైనా చర్చించినట్లు సజ్జల తెలిపారు. జిల్లాలవారీగా మార్పులు, చేర్పులపై సీఎం జగన్ వారికి దిశానిర్ధేశం చేసినట్లు తెలిసింది. ఎవరెవరికి సీట్లు ఇవ్వడం లేదనే విషయాన్ని రీజినల్ కోఆర్డినేటర్ల వద్ద చర్చించినట్లు సమాచారం. మరో రెండు రోజుల్లో 60 సీట్లకు అభ్యర్థుల ఎంపిక పై ప్రకటన రానుంది. జనవరి ఒకటి నుంచి ప్రారంభించే పెన్షన్ల పెంపు కార్యక్రమంలో కొత్త ఇంఛార్జిలు పాల్గొనేలా సీఎం ముందుకెళ్తున్నారు.

## కుప్పం నుంచి వైసీపీ రెబల్...

తిరుపతి, డిసెంబర్ 29, కుప్పం.. టీడీపీ అధినేత చంద్రబాబు సొంత నియోజకవర్గమైన ఈ ప్రాంతానిది ఏపీ రాజకీయాల్లో ప్రత్యేక స్థానం. దీనిపై ఈసారి వైసీపీ కూడా ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. సీఎం జగన్ 'వై నాట్ 175' నినాదంతో ముందుకెళ్తున్నారు. అందుకు అనుగుణంగా మంత్రులు, నేతలు, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. అయితే, తాజాగా, కుప్పంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు ఓ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ షాకిచ్చారు. రాబోయే ఎన్నికల్లో కుప్పం వైసీపీలో రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తానంటూ ముందుకొచ్చారు నీలిమా జగదీష్ . ప్రచారం సైతం మొదలుపెట్టి నియోజకవర్గంలో ప్రజలతో మమేకమవుతున్నారు. అధికార వైసీపీకి చెందిన మొరసనపల్లె సర్పంచ్ జగదీష్ భార్య నీలిమ. కుప్పం అసెంబ్లీ స్థానంలో ఒక్క మహిళ కూడా ఎమ్మెల్యేగా స్థానం కల్పించలేదని, స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజలకు సేవ చేయడానికే ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని నీలిమ స్పష్టం చేస్తున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలపై విమర్శలు చేస్తూ పోటీకి సై అంటూ ముందుకొచ్చారు. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.

## అన్నారాంబాబు వెనుక వైవి



ఒంగోలు, డిసెంబర్ 29, ప్రకాశం జిల్లాలో వైసీపీ పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. పార్టీలో అంతర్గత కలహాలు హై కమాండ్ కు నిద్ర లేకుండా చేస్తున్నాయి. ఇప్పటికే బాలినేని శ్రీనివాస్ రెడ్డి రూపంలో నిత్య అసంతృప్తి కనిపిస్తోంది. అటు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి సైతం కంఫర్ట్ గా కనిపించడం లేదు. ఆ ఇద్దరి నేతల వ్యవహార శైలితో హై కమాండ్ విసిగి వేసారి పోతోంది. బాలినేని శ్రీనివాస్ రెడ్డి సీఎం జగన్ అంటేనే మండి పడిపోతున్నారు. జగన్ సైతం బాలినేని వదులుకునేందుకు సిద్ధమని సంకేతాలు పంపుతున్నారు. ఎంపీ మాగుంట మరోసారి పార్లమెంట్ స్థానానికి పోటీ చేయాలంటే భారీ మొత్తంలో నగదు డిపాజిట్ చేయాల్సిందేనని తేల్చి చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. ఆ వివాదం అలా ఉండగానే గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు బాంబు పేల్చారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయబోనని ప్రకటించారు. దీని వెనుక రెడ్డి సామాజిక వర్గం నేతలు ఉన్నారని ఆయన ఆక్రోశిస్తున్నారు. గత ఎన్నికల్లో గిద్దలూరు నుంచి పోటీ చేసిన రాంబాబుకు 81 వేల అత్యధిక మెజారిటీ లభించింది. 2009లో ప్రజారాజ్యం తరుపున పోటీ చేసిన ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయలేనని బహిరంగంగా ప్రకటించడం విశేషం. పార్టీలో రెడ్డి సామాజిక వర్గం నన్ను చాలా ఇబ్బందులు పెడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పార్టీ నాయకులకు చెప్పిన పట్టించుకోలేదని ఆయన వాపోతున్నారు. అయితే ఆయన అస్త్ర సన్యాసం వెనుక మాగుంట శ్రీనివాసుల రెడ్డి కారణమని తెలుస్తోంది. మూడు దశాబ్దాలుగా మాగుంట కుటుంబం ప్రకాశం జిల్లా కు ఏం చేసిందని ప్రశ్నించడం ద్వారా అన్నా రాంబాబు గట్టి సంకేతాలే పంపారు. వచ్చే ఎన్నికల్లో మాగుంట ఎంపీగా పోటీ చేస్తే వ్యతిరేక ప్రచారం చేస్తానని కూడా తేల్చి చెప్పారు. గిద్దలూరు నుంచి బాలినేని శ్రీనివాస్ రెడ్డికి పోటీ చేయాలని జగన్ సూచించిన నేపథ్యంలోనే అన్నా రాంబాబు ఈ ప్రకటన చేసి ఉంటారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అన్నా రాంబాబు తెలుగుదేశం పార్టీలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే తన అనుచరుల అభిప్రాయం అడిగినట్లు సమాచారం. అయితే టిడిపిలో చేరతానని చెప్పకుండా రిటైర్మెంట్ ప్రకటన వెనుక వైసిపి హై కమాండ్ ను ఇరుకున పెట్టేందుకే నన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఏ సామాజిక వర్గం అయితే తనను ఇబ్బంది పెడుతుందో.. అదే సామాజికవర్గాన్ని రాంబాబు టార్గెట్ చేయడం విశేషం. ప్రకాశం జిల్లాలో మారుతున్న రాజకీయ పరిణామాలు ఏమంత ఆశాజనకంగా లేకపోవడంతో జగన్ కీలక నిర్ణయాలు దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు అన్నా రాంబాబు వ్యాఖ్యల వెనుక వైవి సుబ్బారెడ్డి ఉన్నారన్న అనుమానాలు కూడా ఉన్నాయి. గత కొద్దిరోజులుగా బాలినేని శ్రీనివాస్ రెడ్డి, మాగుంట శ్రీనివాసుల రెడ్డి స్నేహంగా ఉన్నారు. వై వి సుబ్బారెడ్డి కి వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారు. ఈ తరుణంలో అన్నా రాంబాబు హాట్ కామెంట్స్ చేయడం విశేషం. దీని వెనుక కచ్చితంగా వైవి సుబ్బారెడ్డి ఉన్నారని.. ఆయనే ఈ తరహా ప్రకటనలు చేయిస్తున్నారని ప్రకాశం వైసీపీ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. అయితే ఎలా తీసుకున్నా ప్రకాశం జిల్లా వైసీపీలో మాత్రం రోజురోజుకు వివాదాలు ముదురుతుండడం ఆ పార్టీకి మైనస్ గా మారనుంది. వచ్చే ఎన్నికల్లో విపక్షాలకు చేజేతుల అవకాశం ఇస్తున్నారని ప్రచారం జరుగుతోంది. దీనిపై హై కమాండ్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి.

## విశాఖలో ఆ ముగ్గురు అవుట్?

విశాఖపట్టణం, డిసెంబర్ 29, విశాఖ జిల్లా పై జగన్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. అక్కడ మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో బలమైన అభ్యర్థులను బరిలోదించాలని చూస్తున్నారు. జిల్లాలో పార్టీ అధ్యక్షుడిగా ఉన్న పంచకర్ల రమేష్ బాబు జనసేనలో చేరారు. తాజాగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ సైతం అదే పని చేశారు. ఇది ఒక రకంగా వైసిపికి షాకింగ్ పరిణామమే. అందుకే వచ్చే ఎన్నికల్లో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని జగన్ చూస్తున్నారు. భారీగా అభ్యర్థుల మార్పునకు శ్రీకారం చుడతారని ప్రచారం జరుగుతోంది. సరిగ్గా ఇటువంటి పరిస్థితుల్లోనే ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి ముగ్గురు సిట్టింగులకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఫోన్ రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. వీరి మార్పు తప్పదని ప్రచారం జరుగుతోంది. విశాఖ దక్షిణం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు లకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి పిలుపు వచ్చింది. దీంతో వారు బయలుదేరి వెళ్లారు. దీంతో రకరకాల చర్చ జరుగుతోంది. ఈ ముగ్గురు నియోజకవర్గాల్లో ఏమైనా మార్పులు ఉంటాయా? స్థాన చలనం ఉంటుందా? లేకుంటే పక్కన పడేస్తారా? అన్న టాక్ నడుస్తోంది. ఈ మూడు చోట్ల పార్టీ బలహీనంగా ఉన్నట్లు సర్వే నివేదికలు తేల్చి చెబుతున్నాయి. ముగ్గురు సిట్టింగులపై ప్రతికూల ఫలితాలు వచ్చినట్లు తేలడంతో.. జగన్ వారిని పిలిపించి మాట్లాడినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి టిడిపి తరఫున పోటీ చేసిన వాసుపల్లి గణేష్ కుమార్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎన్నికల అనంతరం వైసీపీలోకి ఫిరాయించారు. అప్పట్లో టికెట్ హామీతోనే పార్టీలో చేర్చుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఆయన పనితీరుపై వైసీపీలో పెద్దగా సంతృప్తి కనిపించడం లేదు. అందుకే ఆయనను పక్కన పెడతారని.. ఆయన స్థానంలో కోలా గురువులు కానీ.. సీతం రాజు సుధాకర్ కానీ పోటీ చేస్తారని టాక్ నడుస్తోంది. ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కి ఈసారి స్థానచలనం తప్పదని టాక్ నడుస్తోంది. ఆయన కాపు సామాజిక వర్గానికి చెందిన నేత. అనకాపల్లి పార్లమెంట్ స్థానం పరిధిలో కాపుల సంఖ్య అధికం. అందుకే ఈసారి ఆయన ఎంపీగా పోటీ చేయించి.. చోడవరం అసెంబ్లీ స్థానానికి కొత్త అభ్యర్థిని తెస్తారని టాక్ నడుస్తోంది. అయితే ఎంపీగా పోటీ చేయడానికి ధర్మ శ్రీ విముఖత సైతం తప్పిస్తారని ప్రచారం జరుగుతోంది. ఆయన పనితీరుపై వైసీపీలోనే వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. స్థానంలో మాజీ ఎమ్మెల్యే చంగల వెంకట్రావుకు ఇసారెడ్డి టికెట్ ఖాయమని ప్రచారం జరుగుతోంది.

